TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-122 పేజీలు:-4 సోమవారం 13-04-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM




## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు



- ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ
- ఆరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న జీవన్ రెడ్డి
- కేసీఆర్ తో పనిచేయడం తన అదృష్టమన్న జీవన్ రెడ్డి

జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు- **మిగతా 2 లో**

# పొంగులేటి అవినీతి చిట్టా బయటపెట్టింది మేమే

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా
- కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం



2లో

వనపర్తి జిల్లా,: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. వనపర్తి జిల్లా,: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు.

**అవినీతి బాగోతాన్ని బయట పెట్టారు..**

మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలే: కేటీఆర్

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్
- నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు
- రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి



ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ **- మిగతా 2 లో**

# చంద్రయానం వెనుక భారత మేధస్సు



- నాసాలో టాప్?లో అమిత్ క్షత్రియ- ఎవరాయన?
- ఆర్టెమిస్-2 మిషన్ విజయానికి కీలక పాత్ర
- నాసా అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా కీలక బాధ్యతలు
- చిన్ననాటి ఆసక్తి నుంచి అంతరిక్ష రంగంలో అగ్రస్థానానికి ప్రయాణం
- మూన్ టు మార్స్ ప్రోగ్రామ్‌కు నాయకత్వం

అర్ధ శతాబ్దం తర్వాత మానవుడిని మళ్లీ చంద్రుడి వైపు తీసుకెళ్లే ప్రతిష్టాత్మక ప్రయోగం ఆర్టెమిస్-2. ఆ మహత్తర మిషన్ విజయవంతం కావడం వెనుక ఒక భారతీయ సంతతి **- మిగతా 2 లో**

## బంగాల్‌లో మార్పునకు

# ట్రైలర్ ఇదే

- దీదీ అవినీతిపై 'వైట్' పేపర్ రిలీజ్ చేస్తాం: మోదీ
- భారీ జనసంద్రం చూస్తే ఫలితాల సంకేతమన్న ప్రధాని
- టీఎంసీపై అవినీతి ఆరోపణలు, వైట్ పేపర్ హామీ
- సీఏఏ ద్వారా శరణార్థులకు పౌరసత్వం వేగవంతం చేస్తామన్న మోదీ



2లో

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మోదీ, ఈ భారీ జనసంద్రం మే 4న వచ్చే ఫలితాలకు ట్రైలర్ అంటూ వ్యాఖ్యానించారు. బర్ధమాన్ ప్రాంతంలో నిర్వహించిన ఈ సభలో ప్రజల ఉత్సాహం, నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్న ఆయన, బంగాల్‌లో మార్పు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "వేలాది మంది ఇలా ఒకచోట చేరడం అంటే ఇది సాధారణ విషయం కాదు. ఇది భయంపై విశ్వాసం గెలుస్తుందనే సంకేతం" అని అన్నారు. టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, గత 15 ఏళ్ల పాలనలో భారీ అవినీతి జరిగిందని మోదీ ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే టీఎంసీ మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి వ్యవహారాలపై పూర్తి వివరాలతో వైట్ పేపర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అవినీతి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. మహిళల ఓటును ఆకర్షించే దిశగా కీలక హామీలు ఇచ్చిన ప్రధాని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి మహిళకు నెలకు

# హార్ముజ్ జలసంధిని తెరుస్తాం

- ఆ మార్గంలో ఇరాన్ టోల్ వసూలుకు నో ఛాన్స్ : ట్రంప్
- ఇరాన్‌తో సంబంధం లేకుండానే 'హార్ముజ్' జలసంధి పునరుద్ధరణ
- శాంతి చర్చల వేళ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఒప్పందం కుదిరినా, కుదరకపోయినా గల్ఫ్ ప్రాంతంలోని కీలకమైన హార్ముజ్ జలసంధిని అమెరికా తెరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. **- మిగతా 2 లో**


## టీడీపీ కార్యాలయంలో

# శిక్షణా తరగతులు

క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు

ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

- కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ అభిప్రాయాల మార్పిడి
- పార్టీ శ్రేణుల ఆర్థిక బలోపేతానికి జా3 కార్యక్రమం ప్రకటన
- క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా నిలపాలని పిలుపు
- టీడీపీ కుటుంబాన్ని సొంత కుటుంబంలాగే చూసుకుంటానని వెల్లడి



2లో

## 'మావిగన్' అన్నాడు... ఇంకా నయం 'వాటికన్' అనలేదు: జగన్ పై చంద్రబాబు సెటైర్



అమరావతి: వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సెటైర్ వేశారు. ఏపీ రాజధానిగా జగన్ 'మావిగన్' (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్‌ను ప్రతిపాదించడంపై ఎద్దేవా చేసిన చంద్రబాబు, "రాజధానిగా వాటికన్‌ను సూచించనందుకు సంతోషం" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా ఉంటుందని **మొదటి పేజి తరువాయి**

గ్రామాల్లో భూవివాదాలకు తెరలేపిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సమస్యల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. "ప్రజల ఆస్తులకు భద్రత, జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో కోటి 12 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలను పకడ్బందీగా అందించే బాధ్యత తీసుకుంటున్నాం" అని ప్రకటించారు. కరెన్సీ నోట్లకు వాడే టెక్నాలజీనే కొత్త పాస్‌బుక్‌లకు వాడుతున్నామని, **- మిగతా 2 లో**

## మంత్రి టీజీ భరత్ జిమ్ వీడియోపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- జిమ్ లో మంత్రి టీజీ భరత్ కఠినమైన వర్కౌట్లు
- ఆయన కసరత్తులను రాష్ట్ర పెట్టుబడులతో ముడిపెట్టిన లోకేశ్
- అడ్డంకులు దాటుతూ పెట్టుబడులకు అనువైన వాతావరణం సృష్టిస్తున్నారని వ్యాఖ్య
- వీడియోను పంచుకున్న వైనం



ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌పై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికరమైన **- మిగతా 2 లో**

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలే: కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి** – కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసముందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుంటున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు.

అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట. ..

మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలే. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తద్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు.

# టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులు

**మొదటిపేజీ తరువాయి** –

పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, వారిలో నూతనోత్సాహం నింపుతున్నారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన క్రమం తప్పకుండా హాజరవుతూ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే సమయంలో, పార్టీ శ్రేణులకు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత ఇస్తున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఆర్థిక స్వావలంబన కోసం 'జు3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన ప్రకటించారు. పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా శిబిరాల్లో చంద్రబాబు చాలా చురుగ్గా పాల్గొంటున్నారు. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ, వారితో నేరుగా సంభాషిస్తున్నారు. ఈ సందర్భంగా రాజకీయ, పరిపాలన అంశాలపై తన సుదీర్ఘ అనుభవాన్ని పంచుకుంటున్నారు. గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై కార్యకర్తల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ, పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి. గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి," అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. కార్యకర్తల ఆర్థిక బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సీఎం తెలిపారు. "పార్టీ నేతలు, కార్యకర్తల కోసం జు3 ప్రోగ్రాం తీసుకొస్తాం. నీతి, నిజాయతీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' కార్యక్రమం చేపడతాం" అని హామీ ఇచ్చారు. "నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచించానో, టీడీపీ కుటుంబం కోసం కూడా అదే విధంగా ఆలోచిస్తున్నాను" అని ఆయన పేర్కొనడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రత్యర్థి పార్టీల తీరును సమర్థంగా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.

# చంద్రయానం వెనుక భారత మేధస్సు

## నాసాలో టాప్?లో అమిత్ క్షత్రియ- ఎవరాయన?

శాస్త్రవేత్త మేధస్సు కీలక పాత్ర పోషించడం విశేషం. నాసాలో అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న అమిత్ క్షత్రియ ఈ మిషన్‌కు ప్రధాన సూత్రధారిగా నిలిచారు. అమెరికాలోని విస్కాన్సిన్?లో జన్మించిన అమిత్ క్షత్రియ చిన్నప్పటి నుంచే అంతరిక్షంపై అపారమైన ఆసక్తి పెంచుకున్నారు. హ్యూస్టన్ నగర పరిసరాల్లో పెరిగిన ఆయన, అక్కడి జాన్సన్ స్పేస్ సెంటర్‌లో జరిగే రాకెట్ ప్రయోగాలను చూసి ప్రేరణ పొందారు. చిన్ననాటి ఆ ఆసక్తే ఆయనను నాసా అగ్రస్థాయికి చేర్చింది.



### పలు విభాగాల్లో కీలక బాధ్యతలు

విద్యాభ్యాస పరంగా కూడా అమిత్ ప్రతిభ కనబరిచారు. కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి గణితశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో మాస్టర్స్ చేశారు. మొదట్లో చమురు, గ్యాస్ రంగాల్లో పనిచేసినప్పటికీ, అంతరిక్షంపై ఉన్న మక్కువతో ఆ రంగంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు. 2003లో నాసా కాంట్రాక్టర్ సంస్థ యునైటెడ్ స్పేస్ అలయన్స్?లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కెరీర్ ప్రారంభించారు. అక్కడి నుంచి క్రమంగా ఎదుగుతూ రోబోటిక్స్, స్పేస్‌క్రాఫ్ట్ ఆపరేషన్స్ వంటి విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నిర్మాణంలో రోబోటిక్ అసెంబ్లీ విభాగంలో ఆయన చేసిన సేవలు విశేషంగా నిలిచాయి 2014 నుంచి 2017 వరకు స్పేస్ స్టేషన్ ఫ్లైట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అమిత్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బృందాలను సమన్వయం చేస్తూ అంతరిక్ష ప్రయోగాలను విజయవంతంగా నడిపించారు. తరువాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి సంబంధించిన వాహన విభాగంలో డిప్యూటీ, యాక్టింగ్ మేనేజర్‌గా పనిచేశారు. ఈ కాలంలో ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, హార్డ్‌వేర్ నిర్వహణలో



కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2021లో నాసా ప్రధాన కార్యాలయానికి బదిలీ అయిన అమిత్, ఎక్స్‌ప్లోరేషన్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ మిషన్ డైరెక్టరేట్?లో కీలక పాత్ర పోషించారు. మానవులను చంద్రుడికి తీసుకెళ్లే స్పేస్‌క్రాఫ్ట్ అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్నారు. ప్రస్తుతం నాసా అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా ఆయన సంస్థలో అత్యున్నత సివిల్ సర్వెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాసా అడ్మినిస్ట్రేటర్‌కు సీనియర్ సలహాదారుగా కూడా పనిచేస్తున్నారు.

### ఆర్టెమిస్-2 మిషన్‌లో అమిత్ వ్యూహాలు కీలకం

నాసాలోని 10 ప్రధాన కేంద్రాల డైరెక్టర్లను సమన్వయం చేయడం, సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడం ఆయన బాధ్యతల్లో భాగం. ముఖ్యంగా మూన్ టు మార్స్ ప్రోగ్రామ్‌కు నాయకత్వం వహిస్తూ చంద్రుడిపై స్థిర నివాస ఏర్పాటుతో పాటు, భవిష్యత్తులో అంగారక గ్రహానికి మానవ యాత్రలకు మార్గం సుగమం చేస్తున్నారు. ఇటీవల విజయవంతంగా ముగిసిన ఆర్టెమిస్-2 మిషన్‌లో అమిత్ వ్యూహాలు కీలకంగా మారాయి. ఆ మిషన్ ద్వారా వ్యోమగాములను చంద్రుని కక్ష్యలోకి పంపి, భూమికి సురక్షితంగా తీసుకురావడంలో నాసా విజయం సాధించింది. ఈ విజయంపై స్పందించిన అమిత్ క్షత్రియ "చంద్రుడి వైపు వెళ్లే మార్గం ఇప్పుడు మరింత స్పష్టమైంది. అయితే మన ముందున్న లక్ష్యాలు ఇంకా పెద్దవే. ఈ విజయానికి వేలాది మంది కృషి కారణం" అని పేర్కొన్నారు. వ్యోమగాముల భద్రతపై కూడా ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఉన్న ప్రమాదాలను గుర్తుంచుకుంటూనే సురక్షితంగా మిషన్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు. ఈ మిషన్‌లో పాల్గొన్న వ్యోమగాములు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఎంతో ధైర్యంతో ఎదురుచూశారని అన్నారు. ముఖ్యంగా భూమికి తిరిగి వచ్చే ఆ కీలక క్షణాల్లో కుటుంబ సభ్యుల ఆందోళన, ఆశలు ఎంతో భావోద్వేగభరితంగా నిలిచాయని చెప్పారు. అమిత్ క్షత్రియ ప్రతిభకు గుర్తింపుగా నాసా అనేక పురస్కారాలు ప్రదానం చేసింది. స్పేస్ స్టేషన్ 50వ ఎక్స్‌పెడిషన్‌లో ఆయన చూపిన నాయకత్వానికి అవుట్‌స్టాండింగ్ లీడర్‌షిప్ మెడల్ లభించింది. అలాగే వ్యోమగాములు అత్యంత గౌరవంగా భావించే సిల్వర్ స్నూపీ అవార్డు కూడా ఆయన అందుకున్నారు. చిన్ననాటి కలలను నిజం చేసుకుంటూ అంతరిక్ష రంగంలో అగ్రస్థానానికి చేరుకున్న అమిత్ క్షత్రియ. భారతీయుల ప్రతిభను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు. ఆర్టెమిస్-2 విజయంతో చంద్రయానం కొత్త దశలోకి అడుగుపెట్టగా భవిష్యత్తులో మరింత భారీ లక్ష్యాలను సాధించేందుకు నాసా సిద్ధమవుతోంది.

# హార్ముజ్ జలసంధిని తెరుస్తాం

**మొదటిపేజీ తరువాయి** – అంతేకాదు, హార్ముజ్? జలసంధి గుండా వెళ్లే నౌకలపై ఎలాంటి రుసుము (టోల్?) వసూలు చేసేందుకు ఇరాన్?ను అనుమతించమని స్పష్టం చేశారు. ఎందుకంటే అది అంతర్జాతీయ జలసంధి కావడమేనని పేర్కొన్నారు. యూఎస్? వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ ఇరాన్‌తో కీలక చర్చల కోసం పాకిస్థాన్ బయలుదేరుతున్న తరుణంలో, జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "జేడీ వాన్స్ బృందం చర్చలకు వెళ్తోంది. వారికి నేను గుడ్?లక్ చెబుతున్నాను. అక్కడ ఏం జరుగుతుందో నేను తెలుసుకుంటాను. అయితే, ఇరాన్ దళాలు సైనికంగా ఓడిపోయాయి. ఇప్పుడు మేము గల్ఫ్ (హార్ముజ్?) జలసంధిని తెరుస్తాము---అది ఒప్పందంతో అయినా, ఒప్పందం లేకపోయినా సరే. ఆ మార్గం తెరిచి ఉంటుంది."

### డొనాల్డ్ ట్రంప్?, అమెరికా అధ్యక్షుడు

ఈ సందర్భంగా, ఇరాన్ సైనిక శక్తి పూర్తిగా క్షీణించిందని, వారి వైమానిక దళం, క్షిపణి నిరోధక వ్యవస్థలు, నాయకత్వం అంతా తుడిచిపెట్టుకుపోయాయని ట్రంప్ అన్నారు. అంతర్జాతీయ జలమార్గాలను ఉపయోగించి ప్రపంచాన్ని కొన్ని రోజులపాటు దోపిడీ చేయడం తప్ప ఇరాన్ నేతలకు మరో మార్గం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. కేవలం చర్చలు జరపడానికి మాత్రమే వారు సజీవంగా ఉన్నారంటూ తన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. అమెరికా-ఇరాన్ మధ్య మరికొద్ది గంటల్లో శాంతి చర్చలు జరగనున్న వేళ ట్రంప్ ఈ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

### ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు!

మరోవైపు, పశ్చిమాసియా ఉద్రిక్తతలను అంతం చేసే లక్ష్యంతో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాకర్ ఖలీబాఫ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శుక్రవారం రాత్రి పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ చేరుకుంది. ఈ బృందంలో ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ, రక్షణ మండలి కార్యదర్శి అలీ అక్బర్ అహ్మదియాన్, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ అబ్దుల్ నాసర్ హెమ్మతీ సహా పలువురు ఎంపీలు, భద్రతా నిపుణులు ఉన్నారు.

### ఇరాన్ పెట్టిన షరతులు ఇవే!

అయితే, చర్చలు ప్రారంభం కావడానికి ముందే ఇరాన్ రెండు కీలక షరతులను విధించింది. స్పీకర్ ఖలీబాఫ్ ఎక్స్? వేదికగా స్పందిస్తూ, "లెబనాన్‌లో కాల్పుల విరమణ చేయాలి. అలాగే ప్రస్తుతం నిలిపివేసిన (బ్లాక్? చేసిన) ఇరాన్ ఆస్తులను విడుదల చేయడంపై ఇరుపక్షాల మధ్య అంగీకారం కుదిరింది. కానీ అవి ఇంకా అమలు కాలేదు. చర్చలు మొదలవ్వాలంటే ఈ రెండు షరతులు నెరవేరాలి" అని స్పష్టం చేశారు. లేనిపక్షంలో చర్చలు విఫలమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే!

అమెరికా తరపున వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్నారు. ఆయనతో పాటు ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ ఈ బృందంలో ఉన్నారు. బయలుదేరే ముందు వాన్స్ మాట్లాడుతూ, "ఇరాన్ నిజాయితీతో చర్చలకు వస్తే మేము సానుకూలంగా స్పందిస్తాం. ఒకవేళ మమ్మల్ని తప్పుదోవ పట్టించాలని చూస్తే మాత్రం మా బృందం గట్టిగానే సమాధానం ఇస్తుంది" అని హెచ్చరించారు.

### శాంతి చేకూరేనా?

అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ఇప్పుడు సందిగ్ధంలో పడింది. ఎందుకంటే లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడుల నిలిపివేత కూడా ఈ ఒప్పందంలో భాగమని ఇరాన్ అంటోంది. ఆయతుల్లా అలీ ఖమేనీతో పోల్చితే, మొజ్తాబా ఖమేనీ నేతృత్వంలోని కొత్త ఇరాన్ నాయకత్వం చాలా ప్రమాదకరమైనది, కఠినమైనదని ఐడీఎఫ్ హెచ్చరించింది. మరోవైపు హెజ్బొల్లా లక్ష్యాలపై దాడులకు ఈ ఒప్పందం వర్తించదని అమెరికా, ఇజ్రాయెల్ అంటున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం (స్థానిక కాలమానం ప్రకారం) ప్రారంభం కానున్న ఈ మొదటి విడత చర్చలు పశ్చిమాసియా భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# బంగాల్‌లో మార్పునకు ట్రైలర్ ఇదే

**మొదటిపేజీ తరువాయి** – చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. మహిళల భద్రతకు పూర్తి హామీ ఉంటుందని, వారు ఎప్పుడైనా, ఎక్కడైనా భయపడకుండా జీవించే వాతావరణం కల్పిస్తామని చెప్పారు. రైతుల సమస్యలపై కూడా మోదీ ప్రత్యేకంగా స్పందించారు. టీఎంసీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపిస్తూ, ముఖ్యంగా బంగాళదుంప రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.9,000 అందిస్తామని తెలిపారు. అదనంగా పంటలకు కనీస మద్దతు ధర, అగ్రో ఇండస్ట్రీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల అంశంపై కూడా మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలోకి అక్రమంగా వచ్చిన వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. అలాగే వారికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "చొరబాటుదారులు తమ సామాను సర్దుకుని వెళ్లిపోవాల్సిన సమయం వచ్చింది" అని వ్యాఖ్యానించారు. సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అంశాన్ని ప్రస్తావిస్తూ, మటువా, నమశూద్ర వంటి శరణార్థి వర్గాలకు పౌరసత్వం కల్పనను వేగవంతం చేస్తామని మోదీ హామీ ఇచ్చారు. వారు ఎవరి దయపై కాకుండా రాజ్యాంగ పరిరక్షణలో ఉన్నారని స్పష్టం చేశారు. ఇక దేశంలోని ఇతర రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్‌ను ప్రస్తావిస్తూ, అసోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అధిక శాతం ఓటింగ్ నమోదైందని తెలిపారు. ముఖ్యంగా మహిళల భారీగా పాల్గొనడం బీజేపీకి అనుకూలంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో బీహార్, మహారాష్ట్ర, హర్యానాల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపించిందని గుర్తుచేశారు. యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో కూడా హామీలు ఇచ్చిన ప్రధాని, వయోపరిమితి కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారికి ప్రత్యేక సడలింపులు ఇస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు చేస్తామని చెప్పారు. ఆరోగ్య రంగంలో కూడా కీలక ప్రకటన చేస్తూ, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని మోదీ పేర్కొన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొత్తంగా చూస్తే, టీఎంసీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు, సంక్షేమ హామీలు, చొరబాట్లపై కఠిన వైఖరి వంటి అంశాలతో మోదీ ప్రసంగం రాజకీయంగా ఉత్కంఠ రేపింది. ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనున్న పోలింగ్‌కు ముందు ఈ వ్యాఖ్యలు ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముంది.

# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

**మొదటిపేజీ తరువాయి** – సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

# మంత్రి టీజీ భరత్ జిమ్ వీడియోపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి** – రీతిలో ప్రశంసలు కురిపించారు. జిమ్‌లో టీజీ భరత్ కఠినమైన వ్యాయామాలు చేస్తున్న వీడియోను షేర్ చేసిన లోకేశ్, ఆయన కసరత్తులను రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణంతో ముడిపెడుతూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి కలిగిస్తున్నాయి. టీజీ భరత్ జిమ్‌లో జంపింగ్స్ తో కూడిన వర్కౌట్ చేస్తున్న వీడియోను నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ వీడియోకు ఆయన ఓ ఆసక్తికరమైన వ్యాఖ్యను జోడించారు. "రాష్ట్రంలో అత్యుత్తమ పెట్టుబడి వాతావరణాన్ని అందించడానికి మా పరిశ్రమల మంత్రి టీజీ భరత్ గారు ఇలా అడ్డంకులను దాటుతున్నారు" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో పాటు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', 'చూజ్ స్పీడ్ చూజ్ ఏపీ' అనే హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

# పొంగులేటి అవినీతి చిట్టా బయటపెట్టింది మేమే..

కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు.

### నాదర్‌గుల్ భూములను రక్షించాం..

కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణ దారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

# 'మావిగన్' అన్నాడు... ఇంకా నయం 'వాటికన్' అనలేదు: జగన్ పై చంద్రబాబు సెటైర్

బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్, డిజిటల్ లాక్ వంటి సదుపాయాలతో వీటిని ఎవరూ తారుమారు చేయలేరని భరోసా ఇచ్చారు. మూడు దశల్లో ఈ-కేవైసీ ద్వారా యజమానిని నిర్ధారించుకున్న తర్వాతే పాస్‌బుక్‌లు ఇస్తున్నామని, ఈ ప్రక్రియలో ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తున్నామని వివరించారు.



### గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా సర్వనాశనమైందని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర విభజన కంటే దారుణమైన పరిస్థితులు గత ప్రభుత్వ హయాంలో నెలకొన్నాయని అన్నారు. "ఆడబిడ్డలకు రక్షణ లేదు, మాట్లాడాలంటే భయం. పరిశ్రమలు పారిపోయాయి, వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయి" అని విమర్శించారు. తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, వివేకానందరెడ్డి హత్య కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. "బాబాయిని చంపేసి ఆ నేరాన్ని నా మీద వేసి, నా చేతిలో కత్తి పెట్టి నరకాసుర రక్త చరిత్ర అంటూ వారి పత్రికలో రాశారు. ఇలాంటి పగటి వేషాలతో ప్రజలను ఏమార్చి గెలిచారు" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని ఒక 'సైకో పార్టీ'గా అభివర్ణించిన ఆయన, ప్రతిపక్షంలో ఉన్నా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి రాజకీయాలు రాష్ట్రానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

### అమరావతి మనందరి రాజధాని

అమరావతి నిర్మాణంపై తనకున్న నిబద్ధతను చంద్రబాబు పునరుద్ఘాటించారు. 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే, గత ప్రభుత్వం రాజధానిని నాశనం చేసిందని విమర్శించారు. అమరావతి రైతులు, మహిళలు పడిన కష్టాలను గుర్తుచేసుకున్నారు. "అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అని నిన్ననే కేంద్ర ప్రభుత్వం రాజముద్ర వేసింది. అయినా ఇంకా మూడు ముక్కలాట అంటున్నారు. నీలాంటి వెయ్యి మంది సైకోలు అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు" అని చంద్రబాబు సవాల్ విసిరారు. అమరావతి కేవలం రాజధానే కాదని, హైదరాబాద్ తరహాలో సంపద సృష్టించే కేంద్రమని, దానిని పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందని, వేల కోట్లు ఖర్చు చేసి దాన్ని మళ్లీ గాడిన పెట్టి, గోదావరి పుష్కరాలలోగా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు.

### అధికారులకు క్లాస్.. అభివృద్ధిపై ఫోకస్

ఈ సభలోనే చంద్రబాబు అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించడం విశేషం. వేమూరు నియోజకవర్గంలో ఆర్టీసీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఇరిగేషన్ వంటి శాఖలు రాష్ట్ర సగటు కన్నా మెరుగ్గా పనిచేస్తున్నాయని అభినందించారు. అదే సమయంలో, రేషన్ పంపిణీ, వ్యవసాయం, మధ్యాహ్న భోజన పథకం, రోడ్లు, ఇసుక సరఫరా వంటి అంశాల్లో వెనుకబడిన అధికారులను వేదికపైనే నిలదీశారు. "ఇసుక ఉచితంగా ఇస్తుంటే, మీరు ప్రజలకు అందించకుండా చెడ్డపేరు తెస్తే ఎలా?" అని మైనింగ్ అధికారిని ప్రశ్నించారు. పనితీరు బాగోలేని శాఖలు వెంటనే గాడిన పడాలని, ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మరోవైపు, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని, సూర్యలంక బీచ్‌ను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

### వేమూరుకు వరాల జల్లు

**సభ ముగింపులో వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. బ్రాహ్మణ కోడూరు, కొల్లూరు వద్ద హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 25 కోట్లు, బట్టిప్రోలు-పెసర్లంక రోడ్డుకు రూ. 2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. లంక గ్రామాల్లో భూమి కోతను నివారించేందుకు రూ. 2.54 కోట్లతో గ్రోయిన్‌ల నిర్మాణం చేపడతామన్నారు. వేమూరులో కొత్త ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు, మూతపడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు కూడా హామీ ఇచ్చారు. వరద నష్టపరిహారం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా, తెలుగు జాతిని ప్రపంచంలోనే అగ్రగామి జాతిగా నిలబెట్టడమే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.**

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 13-04-2026

# వారణాసిలో రాముడు నిడివి ఎంతంటే?



దర్శకధీరుడు రాజమౌళి ప్రతి సినిమాలోనూ భారీ ఎమోషనల్ హై, ఊహకందని సర్ప్రైజ్ ఎలిమెంట్ ఉంటుంది. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ తో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం -వారణాసి-లోనూ అలాంటి ఒక భారీ సర్ప్రైజ్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. కథాంశంలో భాగంగా మహేష్ సుమారు 25 నిమిషాల పాటు శ్రీరాముడి గెటప్‌లో కనిపించనున్నారనే వార్త సినీ వర్గాల్లో చర్చకొచ్చింది. వారణాసి నేపథ్యంలో సాగే ఓ కీలక ఘట్టంలో మహేష్ ను దైవిక రూపంలో రాజమౌళి ఆవిష్క రిస్తున్నారు. చిన్నపాటి గ్లింప్స్ లా కాకుండా? ఏకంగా 25 నిమిషాల నిడివి గల ఒక భారీ ఎపిసోడ్‌ను రాజమౌళి డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో మహేష్ రాముడిగా కనిపించడమే కాదు. తనదైన శైలిలో ఒక అత్యంత కీలకమైన యుద్ధ సన్నివేశంలో పాల్గొంటారని టాక్. రాజమౌళి మార్క్ గ్రాండియర్, మహేష్ ఇంటెన్సిటీ కలిస్తే వెండితెరపై ఆ దృశ్యం విజువల్ ఫీస్ట్‌లా ఉంటుం దనడంలో సందేహం లేదు. ఆధ్యాత్మిక నగరం వారణాసి ఈ ఎపిసోడ్‌కు పర్‌ఫెక్ట్ బ్యాక్‌డ్రాప్‌గా నిలవనుందిట. మహేష్ కు ఉన్న క్లాస్ అప్పీల్, రాజమౌళి ఇచ్చే మాస్ ఎలివేషన్ 25 నిమిషాల ఎపిసోడ్‌ను సినిమా మొత్తానికే హైలైట్‌గా మారుస్తాయని చెప్పొచ్చు. ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో -రామాయణం- ,పౌరాణిక గాథలపై విపరీతమైన ఆదరణ పెరిగింది. రామాయణంలో రణబీర్ కపూర్ పూర్తి నిడివి రాముడి పాత్రలు చేస్తోన్న తరుణంలో రాజమౌళి ఓ అడ్వెంచర్ సినిమాలో మహేష్‌ను ఇలా చూపించడం అనేది వ్యూహాత్మకంగా కూడా ఎంతో కలిసొచ్చే అంశం. ఇది తెలుగు ప్రేక్షకులే కాదు దేశవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్‌ను ఎమోషనల్‌గా కనెక్ట్ చేయడానికి జక్కన్న వేసిన మాస్టర్ ప్లాన్‌గా కనిపిస్తోంది. ఈ ఎపిసోడ్ కేవలం భక్తి కోణంలోనే కాకుండా కథానాయకుడి పాత్రలోని సాహసోపేతమైన కోణాన్ని ఎలివేట్ చేయడానికి ఉపయోగపడుతుందని తెలుస్తోంది. సామాన్యుడు సాహసిగా మారే క్రమంలో పురాణ పురుషుల స్ఫూర్తిని లేదా వారి లక్షణాలను పుణికిపుచ్చుకోవడం అనే అంశంపై రాజమౌళి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఆ 25 నిమిషాల్లో మహేష్ నటన, బాడీ లాంగ్వేజ్ రాజమౌళి మేకింగ్ స్టైల్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండబోతాయి? అనడంలో డౌట్ లేదు.అయితే చిత్ర యూనిట్ నుంచి దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న తీరు చూస్తుంటే రాజమౌళి మరోసారి తన విజువల్ మాయాజాలంతో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమనిపిస్తోంది.-వారణాసి- వీధులు, గంగా హారతి బ్యాక్‌డ్రాప్, రాముడిగా మహేష్ ఇవన్నీ కలిస్తే థియేటర్లలో ప్రేక్షకులకు పూనకాలు రావడం ఖాయం. మరి ఈ విజువల్ వండర్ వెండితెరపై ఎలా ఉండబోతుందో తెలియాలంటే మేకర్స్ ఇచ్చే అప్‌డేట్ వరకు వేచి చూడాల్సిందే.

# దళపతి విజయ్‌ని టార్గెట్ చేసింది ఎవరు?



తమిళనాడు రాజకీయాల్లోకి కొత్త రాజకీయా పార్టీ టీవీకెతో కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. పార్టీని ప్రకటించిన నాటి నుంచే క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలని తమిళనాడు ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తూ కార్యక్రమాలు చేయడం మొదలు పెట్టారు. ఇక్కడి నుంచే అసలు కథ మలుపులు తిరగడం మొదలైంది. పార్టీ జెండా నుంచి మొదలైన విజయ్ సమస్యల సమరం ఇంటి వరకు వెళ్లి బహిరంగ చర్చకు తెరలేపింది. కరూర్ తొక్కిసలాట విజయ్‌ని సీబీఐ గడప తొక్కేలా చేస్తే భార్య సంగీత విడాకుల వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. నామినేషన్‌తో పాటు అనేక సందర్భాల్లో విజయ్ వ్యక్తిగతంగా టార్గెట్ అవుతూ వస్తున్నాడు. త్రిషతో కలిసి చెన్నైలోని ఓ వివాహ వేడుకకు హాజరు కావడం, దానిపై విమర్శలు వెల్లువెత్తడంతో మరోసారి వార్తల్లో నిలిచాడు విజయ్. అంతకు ముందు -జన నాయగన్- రిలీజ్ చుట్టూ సెన్సార్ వివాదం తలెత్తడం, అది వారంలో సద్దుకుంటుంది అనుకుంటే మూడు నెలలకు పైనే సాగదీస్తూ ఇప్పటికీ రిలీజ్‌కు దారులు కనిపించకపోవడంతో ఆ సినిమా రిలీజ్ ఇప్పట్లో కష్టమని తేలిపోయింది. ఈ వివాదం, వ్యక్తిగత సమస్యలపై విజయ్ స్పందించలేదు. మౌనం పాటిస్తూ వచ్చాడు. అయితే ఇటీవల నామినేషన్ విషయంలో -ఎస్‌ఓపీ-ని ప్రత్యేకంగా తీసుకొచ్చి తనని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడంతో ఎన్నికల ప్రచారంలో ఒక్కసారిగా విజయ్ బరస్ట్ అయ్యారు. -జన నాయగన్- సెన్సార్ వివాదం వెనక కుట్రకోణం ఉందని బాహాటంగానే వెల్లడించిన విజయ్ తాజాగా తనపై జరుగుతున్న ప్రచారం, తన వ్యక్తగత జీవితంలో మొదలైన సమస్యలపై తొలిసారి స్పందించారు. -జన నాయగన్- రిలీజ్‌ని ఆపింది ఎవరో తనకు తెలుసని చెప్పిన విజయ్ తనని రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. తనని ఎన్నిరకరాలుగా ఇబ్బందులకు గురి చేసినా తనని ఏమీ చేయలేకపోయారని, వాటికి నేను భయపడకుండా ముందుకు సాగడంతో మరో సమస్యని తెరపైకి తీసుకొచ్చి తనని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని పరోక్షంగా తన భార్య సంగీత విడాకుల వ్యవహారం గురించి చెప్పుకొచ్చారు. అంటే విజయ్ మాటలని బట్టి చూస్తే సంగీతని కావాలనే విడాకుల నోటీసులు ఇవ్వాలని ఎవరో ఫోర్స్ చేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన చుట్టూ ఎన్నిరకాల సమస్యలు సృష్టిస్తున్నా తాను ఏమాత్రం వెనకడుగు వేయకపోవడంతో తన చుట్టూ ఉన్న వాళ్లను ఉపయోగించుకుని ఎన్నడూ లేని విధంగా ఎన్నికలకు 30 రోజుల ముందు తన మీద ఆరోపణలు చేయించారంటూ విజయ్ విడాకులు వ్యవహారం వెనుక జరిగిన కుట్రని బయటపెట్టే ప్రయత్నం చేయడం అందరిని షాక్‌కు గురి చేస్తోంది. ఎన్నిరకాలుగా తనని ఇబ్బందులకు గురి చేసినా తాను ఆగనని, తనని ఎవరూ ఆపలేరని, జనం కోసం తాను ఎంత దూరమైనా వెళతారనని విజయ్ స్పష్టం చేయడంతో తమిళనాట కొత్త చర్చ మొదలైంది. విజయ్‌ని టార్గెట్ చేసింది ఎవరు? అధికార పార్టీనా? లేక కేంద్ర పార్టీనా? అనే చర్చ జరుగుతోంది?. విజయ్‌తో పొత్తుకు ప్రయత్నించిన పార్టీ దీని వెనక ఉందా? ..పార్టీ ప్రకటన చేసిన తరువాత జరిగిన సంఘటనల వెనుక అధికార పార్టీ వర్గాలు ఉన్నాయా? అని తమిళనాడులో చర్చ జరుగుతోంది.

# సోగ కాళ్ల సోయగానికి ఉక్కిరిబిక్కిరి



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల తనదైన అందం, అద్భుతమైన డాన్స్ .. నటనతో ఇప్పటికే భారీ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో ఈ బ్యూటీ తన సోగ కాళ్ల సొగసుతో అభిమానులను పరేషాన్ చేస్తోంది. శ్రీలీల షేర్ చేసిన ఈ -థై థండర్ షో- నెట్టింట మంటలు పుట్టిస్తోంది. ఈ కుర్రబ్యూటీ అందచందాలు చూసి నెటిజన్లు మతి చెడిపోతోందంటూ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఈ వీడియోలో శ్రీలీల వేసిన స్టెప్పులు, తన ఎక్స్‌ప్రెషన్స్ కుర్రకారుకు గిలిగింతలు పెడుతున్నాయి. ఈ వీడియోలో శ్రీలీల ధరించిన డ్రెస్ అత్యంత ప్రత్యేకంగా డిజైన్ చేసారు. పిక్కల పైకి తేలిపోయే పొట్టి మిడ్డీపై స్టైలిష్ క్రీమ్ కలర్ సూట్ ధరించి తాను మాత్రం ఇతరుల కంటే సంథింగ్ స్పెషల్ అనిపించుకుంది. ఎక్కడికో ప్రయాణం అవుతూ విమానాశ్రయ టెర్మినల్‌లో మాస్క్ పెట్టుకుని కనిపిస్తున్నా కానీ.. ఈ భామ గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు. తెలుగమ్మాయి అలా నడిచి వెళుతుంటే ఆ పొట్టి మిడ్డీ ఇంకా పైపైకి తేలిపోతూ థై సొగసులను ఎలివేట్ చేస్తోంది. మొత్తానికి శ్రీలీల ఇచ్చిన ఈ గ్లామర్ ట్రీట్ అభిమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. శ్రీలీల ఫ్యాషన్ సెన్స్ చూస్తుంటే బాలీవుడ్ బ్యూటీలకు సైతం మతి చెడటం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా బీ-టౌన్‌లోని జెన్ జెడ్ నటవారసురాళ్లు కుళ్లుకునే రేంజులో ఈ తెలుగమ్మాయి తనను తాను సిద్ధం చేసుకుంటోంది. ఈ భామ ఎంపిక చేసుకుంటున్న డిజైనర్ లుక్స్ .. క్యారీ చేస్తున్న విధానం ఫ్యాన్స్‌ను కిల్ చేస్తున్నాయి. కేవలం క్యూట్ లుక్స్‌కే పరిమితం కాకుండా.. ఇలాంటి బోల్డ్, స్టైలిష్ అప్పియరెన్స్‌తో తను గ్లోబల్ రేంజ్ బ్యూటీ అని నిరూపించుకుంటోంది. శ్రీలీల ఇటీవల వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. మహేష్ బాబు సరసన నటించిన -గుంటూరు కారం- చిత్రంతో పాటు -ఆదికేశవ-, -ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్-, -స్కంద-, -భగవంత్ కేసరి- వంటి సినిమాల్లో నటించింది. ఈ చిత్రాల్లోని పాటల్లో శ్రీలీల డ్యాన్స్ స్టెప్పులు ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉన్నాయి. తన ప్రతిభతో తక్కువ కాలంలోనే అగ్ర హీరోల సరసన అవకాశాలు దక్కించుకుని టాలీవుడ్ -మోస్ట్ వాంటెడ్- హీరోయిన్‌గా ఎదిగింది. శ్రీలీల తదుపరి చిత్రాల వివరాల్లోకి వెళితే.. ఇటీవల -ఉస్తాద్ భగత్‌సింగ్- విడుదలైంది. తదుపరి కొన్ని భారీ చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. తన అందం, అభినయం.. అలుపెరగని ఎనర్జీతో శ్రీలీల మునుముందు మరిన్ని బ్లాక్ బస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకోవడానికి సిద్ధమవుతోంది.

# కొత్త నిర్మాతలకు బిగ్ సపోర్ట్.. అల్లు అరవింద్ స్ట్రాటజీ ఏంటి?



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మరోసారి తన స్ట్రాటజీస్ తో చర్చనీయాంశంగా మారారు. పరిశ్రమలో కొత్త నిర్మాతలను ప్రోత్సహించే దిశగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా సినిమా నిర్మాణంలోకి రావాలనుకునే వారికి ఆర్థిక సాయం అందిస్తూ, వారిని నిర్మాతలుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. సమాచారం ప్రకారం, అల్లు అరవింద్ చిన్న మొత్తంలో వడ్డీతో డబ్బులు అప్పుగా ఇస్తూ, ఆ ప్రాజెక్టులను తన డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ ద్వారా విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఆ విధానం వల్ల కొత్తగా రంగంలోకి వచ్చే వారికి పెద్ద రిస్క్ లేకుండా నిర్మాతలుగా ఎదగడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో ఆయనకు కూడా డిస్ట్రిబ్యూషన్ స్థాయిలో లాభాలు వచ్చేలా వ్యూహం అమలు చేస్తున్నారని వినికిడి. ప్రత్యేకంగా ఆహా ఓటీటీతో అనుబంధం ఉన్న కొంతమందిని నిర్మాతలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని టాక్ వినిపిస్తోంది. ఆహా సంస్థకు చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు కలిసి ఒక కొత్త సినిమాను నిర్మించబోతున్నారని సమాచారం. ఆ ప్రాజెక్ట్ కు కూడా అల్లు అరవింద్ ఆర్థికంగా మద్దతు ఇస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అజిత్ ఠాకూర్- బీవీఎస్ రవి వంటి వారికి కూడా ఆయన పెట్టుబడులు అందించారని వినికిడి. వీరిద్దరూ కలిసి నటుడు అల్లరి నరేష్ తో ఓ రీమేక్ సినిమా నిర్మించబోతున్నట్టు సమాచారం. ఇది వారి తొలి నిర్మాణ ప్రయోగంగా భావిస్తున్నారు. కొత్తగా నిర్మాతలుగా ఎదగాలని భావించే వారికి అల్లు అరవింద్ చేస్తున్న సహాయం ఇండస్ట్రీలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే గతంలో కూడా అల్లు అరవింద్ ఇదే తరహాలో బన్నీ వాస్, ధీరజ్ మొగలినేని లాంటి వారికి ఆర్థిక సహాయం అందించి నిర్మాతలుగా నిలబెట్టారు. అయితే ఒకప్పుడు బలంగా ఉన్న +ూ2 బ్యానర్ ప్రభావం ప్రస్తుతం కొంత తగ్గిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ కొత్త నిర్మాతలను ప్రోత్సహించే తన ప్రయత్నాలు మాత్రం ఆయన కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, అల్లు అరవింద్ తీసుకుంటున్న ఆ కొత్త వ్యూహం టాలీవుడ్ లో నిర్మాతల సంఖ్య పెరగడానికి దోహదపడుతుందనే సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏదేమైనా కొత్త నిర్మాతలకు అల్లు అరవింద్ అవకాశాలు కల్పించడం ద్వారా సినిమా రంగంలో పోటీ పెరిగే అవకాశం ఉందని కొందరు భావిస్తుంటే, మరికొందరు ఇది పరిశ్రమకు కొత్త ఊపు తీసుకురావచ్చని అంటున్నారు. చిన్న బడ్జెట్ సినిమాలకు ఇది మంచి అవకాశం కల్పిస్తుందనే అభిప్రాయం కూడా ఉంది. ఇక అల్లు అర్జున్ స్ట్రాటజీ ఎంతవరకు విజయవంతమవుతుందో, కొత్త నిర్మాతలు ఎంతవరకు స్థిరపడతారో వేచి చూడాలి.

# 'రామాయణ్' విమర్శలపై కపూర్లు.. ఖాన్లు మౌనం

రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తోన్న ఈ సినిమా గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యాక్తమవుతోంది.

బాలీవుడ్‌లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ప్రాజెక్ట్ -రామాయణ్-. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తోన్న ఈ సినిమా గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యూక్తమవుతోంది. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ నాణ్యతపై నెటిజన్లు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ మేకర్స్‌కు అండగా నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సినిమాను పూర్తిగా చూడకుండానే కేవలం ఒక చిన్న గ్లింప్స్ ఆధారంగా గ్రాఫిక్స్ మీద కామెంట్స్ చేయడం సరికాదని హితవు పలికారు. విజువల్ ఎఫెక్ట్స్ అనేవి ఆయా కథల టోన్‌కు అనుగుణంగా ఉంటాయని స్పష్టం చేశారు. అయితే ఈ విషయంలో హృతిక్ మినహా ఇతర అగ్రశ్రేణి తారలైన కపూర్లు , ఖాన్లు మాత్రం మౌనం వహించడం చర్చకు దారి తీస్తోంది. సాధారణంగా పరిశ్రమలో ఒక భారీ ప్రాజెక్ట్ విమర్శలను ఎదుర్కొంటున్నప్పుడు తోటి నటులు , అగ్ర హీరోలు స్పందించి మద్దతు తెలపడం జరుగుతుంటుంది. కానీ రణబీర్ సినిమా విషయంలో కపూర్ కుటుంబానికి చెందిన వారు గానీ, పరిశ్రమను శాసించే ఖాన్ త్రయం గానీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఈ సైలెన్స్ వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయా? అని బాలీవుడ్ వర్గాలు సహా మిగతా పరిశ్రమల్లో చర్చకొస్తుంది. ఇలాంటి పరిస్థితి కేవలం -రామాయణ్- విషయంలోనే కాదు. ఇటీవల విడుదలైన రణవీర్ సింగ్ -ధురందర్- విషయంలోనూ కనిపించింది. ధురంధర్ 2- సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతున్నప్పటికీ చాలా మంది స్టార్ హీరోలు ఆ సినిమా గురించి మాట్లాడటానికి ఆసక్తి చూపలేదు. మిగతా పరిశ్రమల్లో రణవీర్ సింగ్ పనితనంపై చర్చ జరిగినా? హిందీ పరిశ్రమలో మత్రం అదెక్కడా కనిపించలేదు. బాలీవుడ్‌లో హీరోల మధ్య అంతర్గతంగా ఉన్న పోటీ ఈగో వార్స్ దీనికి కారణం కావచ్చన్నది కొందరి అభిప్రాయం. ఒక హీరో సినిమా సంచలనం సృష్టిస్తున్నప్పుడు లేదా విమర్శల పాలవుతున్నప్పుడు మిగతా వారు అంటీముట్టనట్టుగా ఉండటం సంప్రదాయంగా మారుతోందా అనే సందేహాలు లేకపోలేదు. రామాయణ్- లాంటి పౌరాణిక చిత్రాలు కేవలం ఒక నటుడికి లేదా ఒక చిత్ర యూనిట్‌కు సంబంధించినవి కావు. అవి భారతీయ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పే ప్రయత్నాలు. అటువంటి ప్రాజెక్టులపై విమర్శలు వచ్చినప్పుడు పరిశ్రమ మొత్తం ఏకతాటిపై నిలబడి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది. హృతిక్ రోషన్ తన స్పందన ద్వారా అదే విషయాన్ని గుర్తు చేశారు. విజువల్ ఎఫెక్ట్స్ , టెక్నికల్ అంశాలపై ఫైనల్ ప్రోడక్ట్ చూసాకే నిర్ణయానికి రావడం సమంజసమని ఆయన అభిప్రాయపడ్డారు. అల్లు అరవింద్ స్ట్రాటజీ ఏంటి? మరోవైపు ఈ మౌనం వెనుక వ్యూహాత్మక కారణాలు కూడా ఉండొచ్చు అనే అనుమానాలున్నాయి. వివాదాలకు దూరంగా ఉండటమో లేదా తమ తదుపరి సినిమాలపై దృష్టి పెట్టడమో కావచ్చు. కానీ రణబీర్ కపూర్ వంటి అగ్ర నటుడు ఒక పవిత్రమైన పాత్రను పోషిస్తున్నప్పుడు నైతిక మద్దతు ఇవ్వకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దక్షిణాదిలో ఒక పెద్ద సినిమా వస్తున్నప్పుడు హీరోలందరూ సోషల్ మీడియా వేదికగా ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం చూస్తుంటాం. బాలీవుడ్‌లో అటువంటి వాతావరణం తగ్గిపోతుందా అనే చర్చ తాజాగా మొదలైంది. హృతిక్ రోషన్ మద్దతు -రామాయణ్- మేకర్స్‌కు కొంత ఊరటనిచ్చినప్పటికీ మిగతా స్టార్ల నిశ్శబ్దం మాత్రం అనేక ప్రశ్నలను మిగిలిస్తోంది. కేవలం మాటలతో కాకుండా? చేతలతో పరిశ్రమలోని ఐకమత్యాన్ని చాటాల్సిన సమయం ఇది. భవిష్యత్తులో కపూర్లు, ఖాన్లు తమ మౌనాన్ని వీడి భారీ ప్రాజెక్టుపై స్పందిస్తారో లేదో చూడాలి.

# 'రాకా' టైటిల్ వెనుక అసలు అర్థం ఇదేనా?.. అల్లు అర్జున్ కొత్త లుక్‌పై జోరుగా చర్చ!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రానికి 'రాకా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అల్లు అర్జున్ కెరీర్‌లో ఇది 22వ చిత్రం కావడం విశేషం. షారూఖ్ ఖాన్‌తో 'జవాన్' తీసాక అట్లీతో కలిసి బన్నీ చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'రాకా' అనే పదం వినగానే చాలా మందికి కొత్తగా అనిపిస్తోంది. సాధారణంగా ఫినిష్ (ఖీఱఅఅఱంష్ట) భాషలో 'రాకా' అంటే 'రా' లేదా 'బ్రూటల్' అనే అర్థం వస్తుంది. అంటే ఎలాంటి మెరుగు లేకుండా, అసలు స్వరూపంలో ఉండే శక్తిని సూచించే పదంగా దీనిని భావిస్తున్నారు. ఈ నేపథ్యాన్ని బట్టి సినిమాలో హీరో పాత్ర చాలా రఫ్, పవర్‌ఫుల్‌గా ఉండే అవకాశముందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అల్లు అర్జున్ పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపించాడు. నుదిటిపై గాయాలు, కళ్లలో ఆగ్రహం, గుండు తల, నెరిసిన గడ్డంతో బన్నీ యుద్ధంలో గాయపడిన యోధుడిలా కనిపించాడు. తోడేలు ఆకారంలో చూపించిన విజువల్ ఎలిమెంట్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా హిందీ కామిక్స్‌లో 'చాచా చౌదరి' కథల్లో కనిపించే 'రాకా' అనే డెకాయిట్ పాత్రకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయుర్వేద ఔషధం వల్ల చిరంజీవిగా మారే ఆ పాత్రతో పోల్చుతూ, ఈ సినిమాలో కూడా అల్లు అర్జున్ పాత్రకు అలాంటి ఇమ్మోర్టల్ ఎలిమెంట్ ఉండొచ్చని కొందరు ఊహిస్తున్నారు. హాలీవుడ్‌లోని శ-వీవఅ సిరీస్ చూసిన వారికి వోల్ఫ్ మ్యాన్ కాన్సెప్ట్ పరిచయమే. అలాగే విక్రమ్ నటించిన × సినిమాలో కూడా ఇలాంటి లుక్ కనిపించింది. ఇప్పుడు 'రాకా' పోస్టర్‌లో బన్నీని చూస్తే మనిషి నుంచి తోడేలుగా మారే కాన్సెప్ట్ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పు వెనుక ఉన్న కారణం, కథలోని మలుపులు సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారే అవకాశం ఉంది. హిందీ క్లాసిక్ చిత్రం 'జిస్ దేశ్ మే గంగా బెహతి హై'లో విలన్ పేరు కూడా 'రాకా'నే. అందువల్ల హిందీ ప్రేక్షకులకు ఈ పేరు కొత్తది కాదు. కానీ తెలుగు ప్రేక్షకులకు మాత్రం ఈ టైటిల్ కొత్తగా అనిపిస్తోంది. ఏదేమైన 'రాకా' అనే టైటిల్ చుట్టూ ఇప్పటికే ఆసక్తికర చర్చ మొదలైంది. బన్నీ లుక్, అట్లీ దర్శకత్వం, భారీ బడ్జెట్ అన్నీ కలిసి ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కథలో 'రాకా' అనే పేరు వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.



Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moosapet, Hyderabad, pin code 500018.